# <u>పత్రికా ప్రకటన</u>

తేది.10.12.2017.

## ఇళ్ళలో దొంగతనాలు చేసే పాత నేరస్థుడు అరెస్ట్

***సుమారు రూ.1 లక్ష 60 వేలు విలువైన బంగారు, వెండి మరియు రోల్డ్ గోల్డ్ వస్తువులు స్వాధీనం***

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో వివిధ నేరాలను అరికట్టి నిందితులను పట్టుకునేందుకు పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై సిసిఎస్ పోలీసు పోలీసులు నగరంలో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ది.10.12.2017న విజయవాడ, రామవరప్పాడు రింగ్, సి.న్.జి పెట్రోల్ బంకు వద్ద సిసిఎస్ పోలీసుల రాకను గమనించి పారిపోయేందుకు ప్రయత్నించిన ఒక వ్యక్తిని అనుమానంతో అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది.

విచారణలో పట్టుబడిన వ్యక్తి ఇళ్ళలో దొంగతనాలు చేసే పాత నేరస్థుడు ఆరేపల్లి దుర్గారావు అలియాస్ బుడగ (30)గా వెల్లడి కావడంతో ఇతన్ని అరెస్ట్ చేసి, **<u>ఇతని వద్ద నుండి సుమారు రూ.1 లక్ష 60 వేలు విలువైన 33 గ్రాముల బంగారు, 110 గ్రాముల వెండి మరియు రోల్డ్ గోల్డ్ వస్తువులు స్వాధీనం చేసుకోవడం జరిగింది.</u>**

కృష్ణా జిల్లా, చిలకలపూడి, నవీన్ మిటల్ కాలనీకి చెందిన ఆరేపల్లి దుర్గా రావు అలియాస్ బుడగ (30) పాత నేరస్థుడు. గతంలో చేసిన ఇళ్ళ దొంగతనాలకు సంబంధించి పలు మార్లు జైలుకు వెళ్ళడం జరిగింది. ప్రస్తుతం ఇతను విజయవాడ వచ్చి లాడ్జీలలో ఉంటూ ఇనుప ముక్కలను, చెత్త కాగితాలను ఏరుకుని అమ్ముకుంటూ తనకు ఉన్న చెడు వ్యసనాలు, అలవాట్లకు లోనైన దుర్గా రావు చిల్లర దొంగతనాలతో ప్రారంభించి, ఇళ్ళలో దొంగతనాలు చేయడం వరకు చేరుకున్నాడు. ఈ క్రమంలో నిందితుడు గతంలో **<u>విజయవాడ, గుంటూరు, కైకలూరు, పెడన, మచిలీపట్నం, పొన్నూరు, గుడ్లవల్లేరు, గుడివాడ పరిసర ప్రాంతాలలో సుమారు 40 వరకు దొంగతనాలు చేశాడు.</u>** నేర ప్రవృత్తికి అలవాటుపడిన దుర్గారావు, ఈ మధ్య కాలంలో జైలు నుండి బయటకు వచ్చి తిరిగి ఇళ్ళలో దొంగతనాలకు చేయడం ప్రారంభించాడు.

ఈ క్రమంలో పై నిందితుడు 2017 సం॥ నవంబర్ నెలలో విజయవాడ సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్ పరిధి, దుర్గా అగ్రహారం, గోరీల దొడ్డి వీధిలోని ఒక ఇంటిలో రాత్రి సమయంలో తాళం వేసి ఉన్న ఒక ఇంటి తలుపులు తాళాం పగులగొట్టి లోనికి ప్రవేశించి బీరువాను బలవంతంగా తెరిచి బీరువాలోని బంగారం, వెండి వస్తువులను మరియు నగదును దొగిలించడం జరిగింది.

పై నేరంతోపాటు 2017వ సం॥ అక్టోబర్ నెలలో దుర్గారావు మరియు తన బావమరిది అయిన తిరుపతితో కలసి గుడివాడ, ఎస్.యన్ పురం టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఒక అపార్ట్ మెంట్‌లో రెండవ అతస్తు నందు ఒక ఇంటి తలుపు తాళాలను పగలగొట్టి వీరిద్దరు ఇంటి లోనికి ప్రవేశించి బీరువాలోని బంగారు వస్తువులు మరియు నగదును దొంగలించడం జరిగింది.

పై నేరం చేసిన తరువాత 2017వ సం॥ అక్టోబర్ నెలలో రాత్రి సమయంలో మచిలీపట్నం, బచ్చుపేట, ఆర్.కె మెస్ దగ్గర ఒక షాపు షట్టర్ తాళాలను పగలగొట్టి లోనికి ప్రవేశించి ఆ షాపులోని రోల్డ్ గోల్డ్ వస్తువులను కలిగిన రెండు గోను సంచులను దొంగిలించడం జరిగింది.

విజయవాడ నగరంలో నేరాలను కట్టడి చేసే క్రమంలో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసిన సిసిఎస్ పోలీసులు ది.10.12.2017న విజయవాడ, రామవరప్పాడు రింగ్, సిన్‌జి పెట్రోల్ బంకు వద్ద పోలీసుల రాకను గమనించి పారిపోయేందుకు ప్రయత్నించిన నిందితుడిని అరెస్ట్ చేసి, **<u>అతని వద్ద నుండి సుమారు రూ.1 లక్ష 60 వేలు విలువైన 33 గ్రాముల బంగారు, 110 గ్రాముల వెండి మరియు రోల్డ్ గోల్డ్ స్తువులు స్వాధీనం చేసుకోవడం జరిగింది.</u>**

--xx--